క్లుప్తంగా

సంక్షేమం కొనసాగాలంటే జగనన్నే రావాలి


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): ఆంధ్రప్రదేశ్‌లో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి అన్నారు. ముద్దమూడిలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు రవి, శేఖర్, బాబు, మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, గురునాథం, మురళి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

నారాయణవనం: అనారోగ్యంతో మృతి చెందిన మునస్వామి కుటుంబానికి వైఎస్సార్ బీమ పథకం తక్షణ సాయం కింద రూ.పది వేలను గురువారం అందజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ గౌతమి మాట్లాడుతూ మిగిలిన రూ.90 వేలు త్వరలోనే అందుతుందని తెలిపారు. మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మణిరెడ్డి, వార్డు సభ్యులు సొరకాయలు, విజయ పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దారు భార్గవి తెలిపారు. గురువారం చౌకదుకాణాల డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సరుకుల పంపిణీపై దండోరా వేయాలన్నారు. సకాలంలో డీడీలను కట్టాలని తెలిపారు. ఆర్ఐ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



శ్రీకాళహస్తి: పట్టణంలోని స్టెప్ సంస్థ కార్యాలయంలో గురువారం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న 20మందికి క్రిస్మస్, వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని డాక్టర్ ప్రమీలమ్మ బియ్యం, చక్కెర, చింతపండు, కందిపప్పు తదితర వస్తువులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం, సకాలంలో మందులు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించగలుగుతామని తెలిపారు. సంస్థ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో..



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కాటూరు, పల్లమాల గ్రామాల్లోని దళిత, గిరిజన కాలనీల్లోని 95 కుటుంబాల తుపాన్ బాధితులకు బ్రిడ్జి స్టోన్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఆర్థిక సహాయంతో గురువారం నవజీవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. నవజీవన్ సంస్థ అధ్యక్షుడు కాల్వపల్లి సహదేవయ్య, బ్రిడ్జి స్టోన్ ప్రతినిధి శ్రీనివాసులు, సర్పంచ్ రమణమ్మ, వైఎస్సార్‌సీపీ నేత గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


పంచాయతీకి రూ.4,50,126 ఆదాయం

ఏర్పేడు: స్థానిక సచివాలయంలో గురువారం షాపింగ్ కాంప్లెక్స్ గదుల వేలంతో పంచాయతీకి రూ.4,50,126 ఆదాయం వచ్చింది. ఈఓపీఆర్డీ రమణకుమార్ ఆధ్వర్యంలో ఏర్పేడులో నూతనంగా నిర్మించిన 10 గదులకు మూడు నెలల వ్యవధికి సంబంధించి వేలం నిర్వహించారు. సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, కార్యదర్శులు మురగయ్య, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

కేవీబీపురం: మండలంలోని రాజులకండ్రిగ గ్రామంలో ప్రతాప్‌కు చెందిన మోటార్ సైకిల్ చోరీకి గురైంది. ఏఎస్ఐ లోకనాథం కథనం మేరకు.. యథావిధిగా బుధవారం రాత్రి ప్రతాప్ ఇంటి వద్ద మోటార్‌బైక్‌ను పార్క్ చేశాడు. గురువారం ఉదయం లేచి చూసే సరికి బైక్ కనిపించలేదు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్ఐ సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మా దేవుడు నువ్వేనయ్యా..


సంబరాలు జరుపుకుంటున్న పింఛన్‌దారులు

కేవీబీపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని కళత్తూరు దళితవాడకు చెందిన వృద్ధులు(పింఛన్ దారులు) కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటుకున్నారు. తమకు జనవరి నుంచి రూ. 3000 పింఛన్ ఇవ్వనున్న మా బిడ్డ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవిస్తూ.. జై జగన్ అంటూ ముఖ్యమంత్రిని దీవించారు.

సంక్షేమ ప్రదాతా.. శతమానం భవతి

- పండుగలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- వాడవాడలా మార్మోగిన జగన్నినాదం


శ్రీకాళహస్తి: ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం ఫొటోలతో భారీ ర్యాలీ

శ్రీకాళహస్తి: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారని, ఆయన వందేళ్లు వర్ధిల్లాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆకాంక్షించారు. గురువారం పట్టణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబరాన్నంటాయి. జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వందమంది నాయిబ్రాహ్మణులకు వృత్తి కిట్లను, దర్జీలకు టైలరింగ్ కిట్లు, జంగమదేవర్లకు శంఖాలు, గంటలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో 120 తోపుడుబండ్లు అందజేశామన్నారు. దివ్యాంగ వృద్ధులు, మరుగుజ్జులు 15 మందిని ఎంపిక చేసి బంకులు అందజేసినట్లు పేర్కొన్నారు. పట్టణంలో వీధి వ్యాపారాలు చేసుకునే వారికి గొడుగులను అందజేసినట్లు తెలిపారు. తొలుత జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఆలయ నాలుగు వీధుల గుండా ముఖ్యమంత్రి ఫొటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆలయ నాలుగు వీధుల్లోని మండపాలు, వైఎస్సార్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి పంచారు. రిపబ్లిక్ క్లబ్‌లో 10వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ట్రైబల్ గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. చేపలు ఉచితంగా ఇవ్వడం కంటే, చేపలు పట్టుకోవడం నేర్పించి పరికరాలు ఇస్తే కుటుంబం బాగుపడుతుందనే నానుడి జగనన్న నుంచే నేర్చుకున్నానని ఎమ్మెల్యే అన్నారు. 17 ఏళ్లకు ముందే జగన్ చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి జనం కోసం జగన్‌అనే పేరు పెట్టి దేశ విదేశాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. 17 ఏళ్లకు ముందే జగనన్న జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తిలో మెగా వైద్య శిబిరం నిర్వహించి 30వేల మందికి చికిత్సలు అందించినట్లు తెలిపారు. ఆ ట్రస్టుపేరుతోనే అనేకమంది పేదవారికి బంగారు తాళిబొట్లు, ట్రైసైకిళ్లు, ఐరన్‌బాక్సులు, స్కూటర్లు, ట్రాక్టర్లు అందజేశామన్నారు. ఎమ్మెల్యేగా నిత్యం ప్రజల్లోనే ఉంటూ ఆయన ఆశయసాధన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బియ్యపు పవిత్రారెడ్డి, నాయకులు మిద్దెల హరి, గుమ్మడి బాలకృష్ణయ్య, జనార్దన్‌రావు పవార్, వాసునాయుడు, హేమభూషణ్‌రెడ్డి, ముత్యాల పార్థసారథి, పగడాల రాజు, జయగోపాల్, శరవణ, రత్నంరెడ్డి, చంద్రయ్యనాయుడు, చిన్న, లక్ష్మీపతి, పఠాన్ ఫరీద్, సురేష్, కోటయ్య, గోపాల, వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి, మధురెడ్డి, దామోదర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

ఏర్పేడు మండలంలో

ఏర్పేడు: మండలంలోని పల్లంపేటలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ఏర్పేడులో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు., అన్నదానం జరిగింది. పాపానాయుడుపేట, మర్రిమంద, ఎండీపుత్తూరు, కందాడులో పార్టీ నాయకులు కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు.

పెనుమల్లంలో వైఎస్సార్ విగ్రహ ప్రతిష్ఠ

సీఎం జగనన్న జన్మదినం సందర్భంగా మండలంలోని పెనుమల్లంలో గురువారం దివంగతనేత వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే బియ్యపు పవిత్రారెడ్డి ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన మునిరాజా రూ.1.50 లక్షలతో విగ్రహానికి ప్రతిష్ఠించారు. కేక్ కట్ చేసి పంచారు. పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.


ఏర్పేడు: పెనుమల్లంలో వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణలో బియ్యపు పవిత్రారెడ్డి


శ్రీకాళహస్తి: వీధి వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


రేణిగుంటలో అన్నదానం

రేణిగుంట మండలంలో..

రేణిగుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండలంలో ఘనంగా జరిగాయి. రేణిగుంట ఆర్టీసీ బస్టాండు ఆవరణలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి కేక్ కత్తిరించి పంచిపెట్టారు. అన్నదానం చేశారు. తన తండ్రి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి జగన్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి17 ఏళ్లకు ముందే ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామాజిక కార్యక్రమాలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, వైస్ ఎంపీపీ సుజాత, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు దయాకర్‌రెడ్డి, యోగేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు నగేషం, మునిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే బలహీనవర్గాల అభ్యున్నతి


రేణిగుంట: మాట్లాడుతున్న ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి

రేణిగుంట: సంక్షేమం కొనసాగి, పేద ప్రజలంతా సుభిక్షంగా ఉండాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రేణిగుంట ఎంపీపీ కలపాటి హరి ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని కరకంబాడి సచివాలయంలో గురువారం సాయంత్రం జరిగిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. వైఎస్సార్ సీపీ జెండాను, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో పొందుపరచిన ప్రతి హామీని నెరవేరుస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలు వేశారన్నారు. పేదల ఆర్థిక స్వావలంబనకై నేరుగా వారి ఖాతాల్లోకి నవరత్న పథకాల రూపంలో నగదు జమ చేస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సొంత నిధులు వెచ్చించి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. ఎంపీడీవో విష్ణు చిరంజీవి, సర్పంచ్ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్‌ఖాన్, సుబ్రమణ్యం, పీడీ బాబు, సుబ్బారెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుప్పట్ల వితరణ

ఏర్పేడు: మండలంలోని వికృతమాల నీలాద్రి నిలయంలో ఉన్న లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న దివ్యాంగులు, వృద్ధులకు గురువారం రాత్రి వైఎస్సార్ సీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి చీరలు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలోని 47 మంది దివ్యాంగులు, వృద్ధులకు దుప్పట్లు, పాలు, పండ్లు వితరణగా అందజేశారు. నాయకులు ఐతేపల్లి గురునాథం, జీపీ యాదవ్, కేశవులురెడ్డి, ఢిల్లీబాబు, మునిరెడ్డి, రామ్మూర్తి, ట్రస్ట్ అధ్యక్షురాలు సాయిదమ్మ పాల్గొన్నారు.

ఘనంగా రైల్వే పెన్షనర్స్ దినోత్సవం



మాట్లాడుతున్న చీఫ్ అడ్వైజర్ సంజీవరాయప్ప

రేణిగుంట: ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో రైల్వే పెన్షనర్స్ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ చీఫ్ అడ్వైజర్ సంజీవరాయప్ప అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జోనల్ ప్రెసిడెంట్ సుధాకర్ రైల్వే పెన్షనర్ల సమస్యలు, దీర్ఘకాలికంగా కేంద్రం పరిష్కరించని డిమాండ్లను వివరించారు. 80సంవత్సరాలు నిండిన సీనియర్ పెన్షనర్లను సన్మానించారు. రేణిగుంట రైల్వే పెన్షనర్స్ యూనియన్ కార్యాలయంలో కంప్యూటర్‌ను ఏర్పాటు చేశారు. సీఆర్ఎస్ రైల్వే వైద్యాధికారిణి హిమజ, ఎస్‌బీఐ శెట్టిపల్లె బ్రాంచి మేనేజర్ శేఖర్‌ను సన్మానించారు. యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ జయంత్‌కుమార్, శివకుమార్, యుగంధర్, రాజు, రామచంద్రుడు, సుంకప్ప, అన్బు, సత్యరాజు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో సాంకేతిక విప్లవం


తొండమనాడు హైస్కూల్‌లో ట్యాబ్ అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి

శ్రీకాళహస్తి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగంలో సాంకేతిక విప్లవం వచ్చిందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు రెండవ విడత ట్యాబ్‌లను పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి మండల స్థాయి ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అధ్వాన్నస్థితిలో ఉన్న పాఠశాలలను నాడు–నేడు కింద కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ప్రవాస భారతీయుడు వీఆర్ శేఖర్ రూ.40 వేల విలువైన గ్రంథాలయ పుస్తకాలను అందజేశారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, సర్పంచులు విజయభాస్కర్‌రెడ్డి, బర్రి హేమభూషణ్‌రెడ్డి, చుక్కల కిరణ్, రామిరెడ్డి, కప్పారేఖ, కందాటి ఈశ్వర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, వడ్లతాంగాళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, పార్థసారథి, యుగంధర్‌రెడ్డి, ఎంఈవోలు భువనేశ్వరి, బాలయ్య, హెచ్‌ఎంలు క్రిష్ణయ్య, వెంకటరమణ, గురునాథం, కోమలాదేవి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా


ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, నాయకులు

- ఆరోగ్యశ్రీ పరిధి రూ.25లక్షలకు పెంపు
- ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం

సత్యవేడు: పేదల సంపూర్ణ ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి తాను పేదల పక్షపాతిగా నిరూపించుకున్నారని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం సత్యవేడు సచివాలయం–2లో ఆరోగ్యశ్రీకార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో రూ.5 లక్షల వరకు అందించే ఉచిత వైద్య సాయం పరిధిని రూ. 25 లక్షలకు పెంచడం వల్ల లక్షల మంది పేదలకు లబ్ధి కలుగుతుందన్నారు.

విద్యారంగంలో సమూల మార్పులు

విద్యలో సమూల మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి అమలు చేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం సత్యవేడు బాలుర ఉన్నత పాఠశాల 8వతరగతి విద్యార్థులు 119 మందికి ట్యాబ్‌లను ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యంగా జగనన్న విద్యా కానుక కింద పాఠ్యపుస్తకాలు, బూట్లు, యూనిఫాం, సాక్సులు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ అందజేశారన్నారు. ఎంపీడీఓ కె.చంద్రశేఖర్, డాక్టర్ గుణశేఖర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు ఏఎంఎం బాలాజీ రెడ్డి, బి.సోమశేఖర్, ఎంపీటీసీ సభ్యుడు పునిదకుమార్, రాబిన్, రాబర్ట్, ఎంఈఓలు రవి, ఉషా పాల్గొన్నారు.

పిచ్చాటూరులో

పిచ్చాటూరు: పిచ్చాటూరు హైస్కూల్‌లో 81మంది 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ట్యాబ్‌లను అందజేశారు. ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవోలు హేమమాలిని, యుగంధర్ రాజు, పార్టీ మండల అధ్యక్షుడు చలపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో సాంకేతిక విద్య

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): తొట్టంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు రెండవ విడత ట్యాబ్‌ను పంపిణీ చేశారు. సర్పంచ్ సుబ్బయ్య, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వీరాస్వామి, హెచ్‌ఎం సంబంధంశెట్టి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా జగనన్న పాలన


పిచ్చాటూరు: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం పండుగలా నిర్వహించారు. సత్యవేడులో దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం సమీపంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అన్నదానం చేశారు. మండల కన్వీనర్ కె.సుశీల్‌కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏఎంఎం బాలాజీ రెడ్డి, బి.సోమశేఖర్, శ్యాంప్రసాద్ రెడ్డి, మస్తానీ, గోవిందస్వామి, వంశీరెడ్డి నాయకులు ఎంపీ రవి, మునివేలు, ఆనందరెడ్డి, రవి రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

కేవీబీపురంలో..

కేవీబీపురం: మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. పార్టీ ముఖ్య నేతలు నందకుమార్, లాల్‌బాబుయాదవ్, బొర్రా మాధవీరెడ్డి, దశరథరామిరెడ్డి, దేవళ్లమణి, రామ్మోహన్, డేవిడ్, సుబ్బయ్య, ఢిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ

కేవీబీపురం మండలంలోని ఆదర్శ పాఠశాలలో 8 తరగతి విద్యార్థులు 96 మందికి వైఎస్సార్ సీపీ నేత నందకుమార్ గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంఈఓ లక్ష్మీపతి, ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ హరిబాబు పాల్గొన్నారు.

నారాయణవనంలో..

నారాయణవనం: స్థానిక బైపాస్ వద్ద ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కేక్ కట్ చేశారు. అల్పాహారాన్ని అందజేశారు. మధ్యాహ్నం వీరరాఘవస్వామి దేవస్థానం వద్ద పార్టీ శ్రేణులు 300 మందికి అన్నదానం చేశారు. స్వీట్లను పంపిణీ చేశారు. కొండలచెరువులో సర్పంచ్ పళణిరెడ్డి, నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లను అందజేశారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సొరకాయలు, కోనేటి బాబు, ఏకాంబరం, అన్నాదొరై, చిన్నదొరై, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. చిన్నపాండూరులో ఎంపీటీసీ సామర్ల భువనేశ్వరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అన్నదానం చేశారు. రాచర్లలో కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, నేతలు వెంకటేశ్వర్లు, హరిబాబురెడ్డి, తిలక్‌బాబు, చిన్న, వినోద్‌యాదవ్, గిరి, భూషణం, శ్యామలమ్మ పాల్గొన్నారు.

పిచ్చాటూరులో...

స్థానిక బైపాస్ వద్ద ఎమ్మెల్యే ఆదిమూలం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం చేశారు. పార్టీ మండల కన్వీనర్ చలపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్‌నాయుడు, సింగిల్‌విండో చైర్మన్ హరిశ్చంద్రారెడ్డి, సర్పంచ్ రోశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో...

పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు కేక్ కట్ పంచిపెట్టారు. పార్టీ మండల కన్వీనర్ అపరంజిరాజు, రైతు సలహామండలి చైర్మన్ చిన్నదొరై, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సురేష్, నాయకులు మహేష్‌రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిలో

బుచ్చినాయుడుకండ్రిగ: నీర్వాకోట వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అరణి విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి, మొక్కలను నాటారు. ఎంపీపీ సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, నాయకులు అజయ్ కుమార్‌రెడ్డి, హరిబాబు, భాస్కర్‌రెడ్డి, కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ మునిరాజా, హరిప్రసాద్, సంజీవయ్య, ఇమామ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

బుచ్చినాయుడుకండ్రిగలో వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనరు వేలూరు రాకేష్ అధ్యక్షతన చీరలు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉగ్గుమూడి సంధ్య, నాయకులు గురవయ్య, గురునాథం, సాయినాయుడు, యనమల ప్రసాద్, పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. అన్నదానం చేశారు. పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు బొర్రామాధవి, నాయకులు గిరి, కిరణ్‌యాదవ్, వెంకటేష్, హేమంత్, సుధాకర్‌నాయుడు, మనోహర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.


కేవీబీపురం: ట్యాబ్‌ల పంపిణీ


కేవీబీపురం: అన్నదానం చేస్తున్న నేతలు



బీఎన్‌కండ్రిగ: మొక్కలు నాటుతున్న నాయకులు, నాగలాపురంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు


వరదయ్యపాళెం: చిన్నపాండూరులో అన్నదానం


బీఎన్‌కండ్రిగ: చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు


వరదయ్యపాళెం: కేక్ కట్ చేస్తున్న నాయకులు


సత్యవేడు: అన్నదానం